క్లుప్తంగా

సీఎం జగన్‌ను కలిసిన ఎంపీ, జెడ్పీ చైర్‌పర్సన్





హెలీప్యాడ్ వద్ద సీఎం జగన్‌తో ఎంపీ శ్రీధర్, జగన్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ

ఏలూరు టౌన్: ఏలూరు జిల్లా దెందులూరు సహారా గ్రౌండ్స్‌లో సిద్ధం ఎన్నికల సన్నాహక భారీ బహిరంగ సభకు విచ్చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని హెలీప్యాడ్ వద్ద ఎంపీ కోటగిరి శ్రీధర్ మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎం జగన్‌కు జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. సిద్ధం సభను విజయవంతం చేసిన వైఎస్సార్ సీపీ శ్రేణులు, అభిమానులకు వారు ధన్యవాదాలు తెలిపారు.

మార్మోగిన జై జగన్ నినాదాలు



సభాప్రాంగణం వద్ద ఎమ్మెల్యే వాసుబాబుతో సెల్ఫీ దిగిన మహిళా ప్రజాప్రతినిధులు

భీమడోలు: భీమడోలులో సిద్ధం బహిరంగ సభకు వెళ్లే తరుణంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు ప్రధాన వీధుల్లో తీన్‌మార్ డప్పు వాయిద్యాలతో హోరెత్తించారు. బాణ సంచా కాలుస్తూ పురవీధుల్లో జై జగన్... జైజై జగన్ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. తాము సమరానికి సిద్ధమంటూ వైఎస్సార్ సీపీ శ్రేణులు ప్రతిపక్షాలకు సవాలు విసిరారు. సభా ప్రాంగణం వద్ద ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు మహిళా ప్రజాప్రతినిధులతో కలిసి సెల్ఫీ దిగి వారిని ఉత్సాహపర్చారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని వారిని వాసుబాబు కోరారు. జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, భీమడోలు, పూళ్ల సర్పంచులు పాము సునీతా మాన్‌సింగ్, దాయం సుజాత ప్రసాద్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మద్దాల అప్పారావు, నాయకులు సుతాపల్లి ప్రసాద్, కిలపర్తి భాస్కరరావు పాల్గొన్నారు.

రజకుల సమస్యల పరిష్కారానికి కృషి



నియామక పత్రాన్ని అందుకుంటున్న పిప్పర ప్రసాదు

ఉంగుటూరు: ధోబీ మహా సంఘ మండల అధ్యక్షుడిగా గల్లగూడెంకు చెందిన పిప్పర ప్రసాద్‌ను నియమించారు. విజయవాడలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లె శ్రీరాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జొన్నాడ శ్రీనివాస్ చేతులు మీదుగా ప్రసాద్ నియామక పత్రాలు అందుకున్నారు.ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ రజకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

చేబ్రోలు హోటళ్లలో రద్దీ



చేబ్రోలు సెంటరులో రద్దీగా ఉన్న హోటళ్లు

ఉంగుటూరు: సిద్ధం సభకు దెందులూరు వెళ్లిన వైఎస్సార్ సీపీ శ్రేణులు, అభిమానులు తిరుగు ప్రయాణంలో చేబ్రోలు సెంటర్లో శనివారం రాత్రి కొంత సమయం ఆగడంతో అక్కడి హోటళ్లు కిటకిటలాడాయి. తూర్పుగోదావరి జిల్లా, నరసాపురం, భీమవరం ప్రాంతాలకు వాహనాల్లో వెళ్లే వారంతా అక్కడ టీ, టిఫిన్ల కోసం ఆగడంతో అన్ని హోటళ్లలో రద్దీ నెలకొంది.

16 నుంచి అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాలు

దెందులూరు: గాలాయగూడెంలోని అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి 67వ వార్షికోత్సవాలు ఈ నెల 16 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించనున్నట్టు గాలాయగూడెం అమ్మవారి కమిటీ తెలిపింది. 16న అమ్మవారికి తెల్లవారుజాము నుంచి ప్రత్యేక పూజలు, అలంకరణలు చేసి ఉత్సవాలను ప్రారంభించనున్నారు. 16వ తేదీ శుక్రవారం రాత్రి 8 గంటలకు కైకలూరుకి చెందిన నేషనల్ అవార్డు గ్రహీత కుమారి లక్ష్మీజ్యోతితో కూచిపూడి నృత్య ప్రదర్శన, అనంతరం డ్యాన్స్ బేబీ డ్యాన్స్, మ్యూజికల్ నైట్, మిమిక్రీ షో నిర్వహించనున్నారు. 24న మధ్యాహ్నం వైభవంగా అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి అగ్నిగుండం ప్రవేశ కార్యక్రమం నిర్వహించనున్నారు.

ఉప్పొంగిన అభిమానం

- దెందులూరు, ఉంగుటూరు నియోజకవర్గాల్లో సందడి
- సిద్ధం సభకు భారీగా పార్టీ శ్రేణులు హాజరు



దెందులూరులోని సిద్ధం సభ వేదికపై నుంచి వైఎస్సార్ సీపీ శ్రేణులకు అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి



సభకు వస్తూ ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి



రామారావుగూడెం నుంచి బయలుదేరిన పార్టీ నాయకులు



జోగన్నపాలెంలో జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, పాకలపాటి శ్రీనివాసరావు, నిట్టా గాంధీ ఆధ్వర్యంలో పయనం



పునుకొల్లు నుంచి సిద్ధం సభకు బయలుదేరిన వైఎస్సార్ సీపీ శ్రేణులు



గోపన్నపాలెంలో పార్టీ శ్రేణులకు సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరి కుమార్, ఏనుగు రామాంజనేయుల ఆధ్వర్యంలో భోజన ఏర్పాట్లు



సిద్ధం సభ వద్ద సీఎం జగన్, పార్టీ జిల్లా అధ్యక్షుడు నాని, ఎంపీ అభ్యర్థి సునీల్ కుమార్ కటౌట్లు

దెందులూరు/ పెదపాడు/ పెదవేగి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 'సిద్ధం' బహిరంగ సభకు వైఎస్సార్ సీపీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. కనివినీ ఎరుగని రీతిలో ఊహకు అందని విధంగా భారీగా వైఎస్సార్ సీపీ శ్రేణులు తరలిరావడంతో శనివారం దెందులూరు సహారా గ్రౌండ్ జనసంద్రంగా మారింది. ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, ఏపీ ఆయిల్ ఫెడ్ మాజీ చైర్మన్ కొఠారు రామచంద్రరావు ఆధ్వర్యంలో దెందులూరు, పెదపాడు, పెదవేగి, ఏలూరు రూరల్ మండలాలకు చెందిన వైఎస్సార్ సీపీ అన్ని విభాగాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ అభిమానులు సమష్టి కృషితో ఏర్పాట్లు చేశారు. సహారా గ్రౌండ్‌కు నాలుగు వైపులా ఎటు చూసినా వైఎస్సార్ సీపీ శ్రేణులు ఉన్నారు. దెందులూరు మండల పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి నాని, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, ఎంపీపీ బొమ్మన బోయిన సుమలతతో పాటు అన్ని గ్రామాల్లో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, పార్టీకి చెందిన అన్ని విభాగాల నాయకులు బస్సులు, ఆటోలు, ద్విచక్ర వాహనాలతో సిద్ధం సభకు తరలివెళ్లారు. గోపన్నపాలెంలో సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరి కుమార్, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఏనుగు వీరాంజనేయులు, నాయకుల ఆధ్వర్యంలో సిద్ధం సభకు వెళ్లే పార్టీ శ్రేణులకు భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ళ నాని ఆధ్వర్యంలో సిద్ధం సభకు హాజరైన ఏ ఒక్కరికీ అసౌకర్యం కలగకుండా తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేశారు. తొలుత ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత, జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, దెందులూరు నియోజకవర్గ నాయకులు పార్టీ శ్రేణులకు ఘన స్వాగతం పలికారు.

ఉరిమే ఉత్సాహం..
అంతు లేని అభిమానం

సిద్ధం సభకు ఉరిమే ఉత్సాహంతో పార్టీ శ్రేణులు తరలిరావడంతో కొవ్వలి వంతెన, దెందులూరు చెక్‌పోస్ట్, ఆశ్రం వైద్యశాల, సోమవరప్పాడు జంక్షన్, ఏలూరు మొదటి రైల్వే గేటు వరకు వాహనాలు నిలిచిపోయాయి. మధ్యాహ్నం 3.15 గంటల వరకు ఇతర నియోజకవర్గాల నుంచి ప్రజలు వివిధ మార్గాల ద్వారా వచ్చారు. జాతీయ రహదారిపై ఇరువైపులా భారీ కటౌట్లు, ఫ్లెక్సీలతో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆళ్ళ నాని, పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన స్వాగతం ద్వారాలు ఆకట్టుకున్నాయి. ముఖ్యమంత్రి దెందులూరు రావడంతో తమ బాధలు చెప్పుకుని సాయం పొందుదామని విభిన్న ప్రతిభావంతులు వాహనాలతో ఆత్రుతగా సభాస్థలికి చేరుకున్నారు. వివిధ జిల్లాల నుంచి 'సిద్ధం'సభకు వచ్చిన వైఎస్సార్ సీపీ శ్రేణులకు అసౌకర్యం కలగకుండా తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లను అందించారు. పెదపాడు మండల కన్వీనర్ అప్పన ప్రసాద్, ఆళ్ల సతీష్ చౌదరి, అక్కినేని రాజశేఖర్, బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, సంబంగి శ్రావణ్‌కుమార్ నేతృత్వంలో మండలంలోని 23 గ్రామాల నుంచి వైఎస్సార్ సీపీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు దెందులూరులోని సిద్ధం సభకు వెళ్లారు.

దద్దరిల్లిన దెందులూరు

దెందులూరు: 'సిద్ధం'ఎన్నికల సన్నాహక సభ సమరోత్సాహంతో దద్దరిల్లింది. పెదవేగి, పెదపాడు, దెందులూరు, ఏలూరు రూరల్ మండలాల నుంచి సుమా రు 30 వేలకుపైగా ప్రజలు బస్సులు, కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాల్లో సీఎం జగన్‌ను చూసేందుకు తరలివచ్చారు. ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, ఏపీ ఆయిల్‌ఫెడ్ మాజీ చైర్మన్ కొఠారు రామచంద్రరావు, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ళ నాని, వైఎస్సార్ సీపీ సంయుక్త ఆధ్వర్యంలో నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు వారం రోజులుగా రేయింబవళ్ళు శ్రమించి 'సిద్ధం' సభను విజయవంతం చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వేదికపై నుంచి పార్టీ శ్రేణులకు ఎన్నికలకు సంబంధించి దిశానిర్దేశం చేశారు. ఉభయగోదావరి, కృష్ణా జిల్లాల నుంచి వచ్చిన పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో వచ్చారు.

'సిద్ధం' సభ విజయవంతం

ఏలూరు టౌన్: 'సిద్ధం' ఎన్నికల సన్నాహక సభకు జన సునామీ పోటెత్తింది. వెల్లువలా తరలివస్తున్న ప్రజాకెరటాల తాకిడితో సభ కిక్కిరిసిపోయింది. తమ జనహృదయ నేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చూసేందుకు వైఎస్సార్ సీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు లక్షలాదిగా తరలివచ్చారు. అటు రాజమహేంద్రవరం, ఇటు విజయవాడ జాతీయ రహదారులు వాహనాలతో నిండిపోయాయి. సిద్ధం సభా ప్రాంగణం ఇసుకేస్తే రాలనంత జనంతో.. జై జగన్.. జైజై జగన్ నినాదాల హోరుతో.. కార్యకర్తల కరతాళ ధ్వనులతో.. సీఎం.. సీఎం... అంటూ ఉద్రూతలూగిస్తూ ప్రత్యర్థుల గుండెల్లో గుబులు పుట్టించేలా.. యువత విజయ నాదం చేసింది.


ఉత్సాహంగా..

ఏలూరు ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని సారథ్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సిద్ధం సభకు వైఎస్సార్‌సీపీ క్యాడర్ తరలివెళ్లింది. ఏలూరు నియోజకవర్గం నుంచి వందల బస్సులు, కార్లు, మోటారు సైకిళ్లపై ఉత్సాహంగా సభకు హాజరయ్యారు. ఏలూరు 50 డివిజన్ల నుంచి కార్పొరేటర్లు, పార్టీ ఇన్‌చార్జిల ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు, అభిమానులంతా సభకు వెళ్లారు.

కటౌట్లతో కళకళ

సిద్ధం సభా ప్రాంగణం వద్ద సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆళ్ల నాని, ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి భారీ కటౌట్లు ఏర్పాటు చేశారు. సిద్ధం పేరుతో ఏర్పాటు చేసిన కటౌట్‌లు, ఫ్లెక్సీలు, పార్టీ జెండాలతో నగరంలోని రోడ్లు నిండిపోయాయి.

పార్టీ శ్రేణులకు రుణపడి ఉంటా



దెందులూరులో నిర్వహించిన 'సిద్ధం' ఎన్నికల సన్నాహక సభ విజయవంతం చేసిన అన్ని విభాగాల పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, వైఎస్సార్ అభిమానులకు రుణపడి ఉంటాను. తమ వ్యక్తిగత పనిగా భావించి రేయింబవళ్లు శ్రమించి ప్రణాళిక, సమన్వయంతో రాష్ట్రమంతా మార్మోగే విధంగా సిద్ధం సభను వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేసినందుకు ఎంతో సంతోషంగా ఉంది.

– కొఠారు అబ్బయ్యచౌదరి, ఎమ్మెల్యే, దెందులూరు

ఉవ్వెత్తున తరలిన వైఎస్సార్ సీపీ శ్రేణులు



నిడమర్రు: బువ్వనపల్లి నుంచి సిద్ధం సభకు వెళుతున్న ఎమ్మెల్యే వాసుబాబు, నాయకులు



నిడమర్రు: పెదనింద్రకొలనులో జెడ్పీటీసీ కాశి ఆధ్వర్యంలో పయనం



భీమడోలు: గుండుగొలనులో బస్సులను ప్రారంభిస్తున్న ఉప సర్పంచ్ సూర్యనారాయణరాజు



ఉంగుటూరు: నారాయణపురం నుంచి బస్సును ప్రారంభిస్తున్న పార్టీ మండల అధ్యక్షుడు మంగరావు

భీమడోలు/ఉంగుటూరు : దెందులూరులో సహారా మైదానం వద్ద 'సిద్ధం' నినాదంతో శనివారం నిర్వహించిన ఎన్నికల సమర శంఖారావం బహిరంగ సభకు ఉవ్వెత్తుర పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. గ్రామాల నుంచి ఉత్సాహంతో ఉరకలేస్తూ ఉప్పొంగిన నిండు మనస్సుతో అక్క చెల్లెమ్మలు, అన్నతమ్ముళ్లు, పథకాల లబ్ధిదారులు నాయకులతో కలిసి సభ స్థలికి వద్దకు చేరా రు. సంక్షేమ సారథి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చూడాలన్న ఆకాంక్షతో వారంతా కనీవినీ ఎరుగని రీతిలో సిద్ధం సభ వద్దకు చేరారు. భీమడోలు, గుండుగొలను, పూళ్ల, కురెళ్లగూడెం, అంబర్‌పేట, సూరప్పగూడెం, కొల్లేరు గ్రామాల నుంచి 21 బస్సుల్లో, 400 మోటార్ బైక్‌లు, ఆటోల్లో ర్యాలీగా దెందులూరు వెళ్లారు. గణపవరం, నిడమర్రు, ఉంగుటూరు, భీమడోలు మండలాల నుంచి వేలాదిగా తరలి వచ్చిన పార్టీ క్యాడర్ జోష్‌తో ముందుకు సాగారు. నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో వచ్చిన క్యాడరంతా పూళ్ల, గుండుగొలను జాతీయ రహదారి వద్ద చేరుకున్నాయి. అక్కడ ఎమ్మెల్యే పుప్పాల వాసు బాబు, టీటీడీ దేవస్థానం బోర్డు సభ్యుడు గాదిరాజు సుబ్బరాజుకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అక్కడ వారికి భోజనం, మంచినీటి ప్యాకెట్లు అందించారు. గుండుగొలనులో ఉపసర్పంచ్ ముదుండి సూర్యనారాయణరాజు ఆధ్వర్యంలో మూడు బస్సు లు, 100 బైక్‌లపై భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఉంగుటూరు మండలం నుంచి 35 బస్సుల తోపాటు, కార్లు, బైకులపై పార్టీ శ్రేణులు దెందులూరు తరలివెళ్లారు. జెడ్పీటీసీ తుమ్మ గుంట భవానీ రంగ, ఎంపీపీ కనమాల రామయ్య, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, మండల సర్పంచుల ఛాంబర్ అధ్యక్షురాలు పాము సునీత, మాన్‌సింగ్, డీసీసీబీ డైరెక్టర్ కందులపాటి రాజీలు, మండల సాగు సలహా మండలి చైర్మన్ పసుపులేటి సత్యనారాయణ, ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమ, జూనియర్, రాష్ట్ర కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు గోలి సుబ్బారావు, మండల యూత్ విభాగం అధ్యక్షుడు మద్దుల రాజా, కొల్లే రుతో గ్రామాల పార్టీ నాయకులు, సర్పంచుల నాయకత్వంలో భారీగా జనం తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మానుకొండ నాగేశ్వరరావు, దాయం సుజాత ప్రసాద్, ఏపూరి భాను దీపిక, రాంబాబు, గుడివాడ నాగగౌతమి సీతారామాంజనేయులు, భలే రాంబాబు, జల్లూరి వెంకట నరసమ్మ అభిమాన్యు, వెజ్జు బాలాజీ, ఎంపీటీసీలు అంబటి దేవి నాగేంద్రప్రసాద్, జిల్లా నాయకులు వగ్వాల అచ్యుతరామారావు, నాయకులు చెరుకూరి మధు, రామిశెట్టి శ్రీనివాసరావు, రామకుర్తి నాగేశ్వరరావు, మద్దాల అప్పారావు పాల్గొన్నారు.

నిడమర్రు మండలం నుంచి..

నిడమర్రు: సిద్ధం సభకు నిడమర్రు మండలం నుంచి ఎమ్మెల్యే వాసుబాబు ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు నాలుగు వేల మంది తరలి వెళ్లారు. క్రొవ్విడి, బావాయిపాలెం, సిద్దాపురం, చానమిల్లి, అడవికొలను, బువ్వనపల్లి, మందలపర్రు, నిడమర్రు, పెదనింద్రకొలను నుంచి వచ్చిన ఆర్టీసీ బస్సులు, కార్లు, ద్విచక్ర వాహనాలు బువ్వనపల్లిలోని క్యాంపు కార్యాలయం వద్దకు చేరుకోగా వాటిని ఎమ్మెల్యే వాసు బాబు జెండా ఊపిన అనంతరం ర్యాలీగా సిద్ధం సభకు తరలి వెళ్లారు. టీటీడీ పాలకమండలి సభ్యులు గాదిరాజు వెంకట సుబ్బరాజు, జెడ్పీటీసీ కోడే కాశి, ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి, మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు వెజ్జు వెంకటేశ్వరరావు, వైసీపీ స్టేట్ యూత్ సెక్రటరీ సంకు నాగేషుబాబు, సచివాలయాల మండల కన్వీనర్ నౌడు అచ్యుతరామారావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సిద్ధం సభకు వెళ్లిన వారిలో ఉన్నారు.